# ఒగరు

ఆశారాజు



ఆశారాజు

కవిత్వం

# ఒగరు

**ఝరీ పొయిట్రీ సర్కిల్**
హైదరాబాద్





# OGARU

*Thirteenth Anthology of poems*

*by*


**ASHARAJU**

**# 5-6-363, Plot No. 596, Vaidehi Nagar,**
**Vanasthalipuram, Hyderabad- 500070**



First Edition: 2009

*Cover*

*Painting:* **Sudhir Khastgir**

*Design:* **Sita, Akshara Creators**

*Poet's Photo:* **P.C. Ramulu**

*Publication*

**Jhari Poetry Circle**

# 16-2-740/75/40, V.K. Dhage Nagar,
Gaddi Annaram, Hyderabad-500 060. Ph.: 040-24064195

*Sole Distributors*

**Navodaya Book House**

Opp. Aryasamaj, Badichowdi, Near Kachiguda Chowrastha,
Hyderabad. Ph.: 040-24642387

*Composed & Layout*

**Akshara Creators**

Hyderguda, Hyderabad-500029. Ph.: 040-23244088

*Printed at*

**Charita Impressions**

Azamabad Industrial Area, Hyderabad Ph.: 040-27678411

Rs. **60**

పొట్టి శ్రీరాములు తెలుగు విశ్వవిద్యాలయంవారి పాక్షిక ఆర్థిక సహాయంతో ముద్రితం

చినుకులు కురిసిన
నిప్పులకీ

పాము వేసిన
తీపికాటుకీ

విషం చిందే
అధరాలకీ

వేలిని కాల్చిన
దీపానికీ

చిరుతపులి చేసిన
గాయానికీ

చురకత్తి గుచ్చుకున్న
మెరుపులకీ

సౌందర్యరాశుల
క్రోధానికీ

'ఒగరు' ప్రేమను
అంకితం చేస్తున్నాను

**– ఏక్ సపేరా షాయర్**

ఎప్పుడూ...

నా కవిత్వానికీ, నా జీవితానికీ, అండగా వుండే-

గౌరవనీయులు శీలా వీర్రాజుగారికీ

గురువుగారు కె. శివారెడ్డిగారికీ

సోదరులు దేవిప్రియగారికీ

ఆత్మీయులు వాసిరెడ్డి నవీన్‌గారికీ-

నా మీద ఎంతో ప్రేమతో, నేను రాసిన దానిని చాలా అందంగా పుస్తకంగా తెచ్చే

చరిత ఇంప్రెషన్స్ శ్రీ పరుచూరి సుబ్బయ్యగారికీ, శ్రీ బాల్‌రెడ్డిగారికీ,

అక్షర క్రియేటర్స్ సీతగారికీ-

ఈ కవిత్వం చదివి ప్రోత్సహించిన ప్రియమిత్రులు

పి.సి. రాములు, డా॥ నాళేశ్వరం శంకరం, పరమాత్మ,

వారాల కృష్ణమూర్తి, ఒబ్బిని, డా॥ రాము గార్లకీ-

నా వెంటా, నా కవిత్వం వెంటా ప్రేమతో ఆసరాగా నిలిచే, ఆప్తమిత్రుడు

కంశ్రీ (కందుకూరి శ్రీరాములు) గారికీ-

ఈ కవిత్వం ప్రచురించిన

ది హైదరాబాద్ మిర్రర్, నవ్య వీక్లీ, సూర్య, వార్త (రచన), నేటి నిజం, పత్రిక,

ఆంధ్రప్రభ, ఆంధ్రభూమి పత్రికలకూ

పత్రికల్లో పనిచేసే నా శ్రేయోభిలాషులకీ-

ఎంతో అభిమానంతో ఈ పుస్తకానికి ముందుమాట రాసి, నేను రికార్డు చేసిన స్వప్న శకలాలకు రూపాన్నిచ్చి, చెదిరిన ఇంద్రధనుస్సును విశ్లేషించి, విలువ పెంచిన అరుదైన మంచి మిత్రులు

శ్రీ థింసా గారికీ

... ఋణపడి వుంటాను.

**- ఆశారాజు**

# నా మాట

విషం తియ్యగా వుంటుంది
అమృతం చేదుగా వుంటుంది
ప్రేయసి నాగినిలా వుంటుంది
ప్రేమ ఒగరుగా వుంటుంది
స్నేహం దొంగతనంలా వుంటుంది
నామాట లార్జి 'పెగ్గు'లా వుంటుంది
వింటే చెడిపోతావు
వినకపోతే వెంటబడ్తావు
పుస్తకం నీ ముందుంది
ఇక– నీ ఇష్టం!

***– ఏక్ యార్ ముసాఫిర్***

# సంక్షుబ్ధ సౌందర్యం

## థింసా

**క**వి కామరూపుడు కాదు. కాలస్వరూపుడు. తన కాలానికి నిబద్ధుడు. భవిష్యత్తరానికి మార్గదర్శకుడు. కవి ప్రవక్త. కవిత్వం ప్రవచనం. ప్రవచనం భాషకు లొంగదు. కవిత్వానికి భాష చాలదు. దరిమిలా కవిత ఒక భాషా శకలంగా కాక ఒక ప్రవచనంగా (discourse) మనకు ద్యోతకమవ్వాలంటే సాంప్రదాయక విమర్శనా పద్ధతులు సరిపోవు. రాజకీయార్థిక సామాజిక సాంస్కృతిక మానవ మనోవైజ్ఞానిక శాస్త్రాల పరిచయం తప్పనిసరి. అప్పుడే text వెనకున్న context కానీ contextని text చేసిన సామర్థ్యంగానీ మనకు బోధపడదు. కవిత్వం భాషాచమత్కారిక కాదు. కనిపించని గాయాలను గానం చేసే సామాజిక సంకీర్తన.

కవిత్వానికి రంగు, రుచి, వాసన, దిక్కు, దిశ, చూపు, లోతు ఉంటాయన డానికి ఇదుగో అపురూప కవి ఆశారాజు. ఇప్పుడు పదమూడవ సంపుటిగా వెలువరిస్తున్న తన ***ఒగరు*** ***ఒగరు***

***పొగరు***

దృగ్గోచరమవుతాయి. ధనస్వామ్య యాంత్రిక నాగరికత సృజించిన విశృంఖల విషసంస్కృతి, నగర జీవన సంక్లిష్టత, నైతిక విలువల విధ్వంసనం, పడదోసి పైకెక్కిపోవాలనే మనస్తత్వం, మనిషి పరాయీ కరణకు గురై ఈ సమాజపు టంధకార కీకారణ్యంలో ఒంటరి సామాజికుడిగా మిగులు తున్న దుర్మార్గపు సందర్భం... ఈ 'ఒగరు' వ్యక్తీకరణగా ద్యోతకమవుతుంది.

హింస... హింస... క్రౌర్యం... పైశాచికం... బీభత్సం... భయానకం... ఎటు చూసినా కత్తులభాషే... కత్తులు మింగి నిద్రపోతున్న ప్రేమికులే... ఎక్కడ చూసినా నరికేసిన తలలే... రాలిపడ్డ కనుగుడ్లే... దొర్లుతున్న మొండాలే... ఖండిత పసిదేహాలే... ఎక్కడ చూసినా కళింగయుద్ధానంతర దృశ్యాలే...! హింస... హింస... అటుచూడు హింస... ఇటుచూడు హింస... ఎటుచూడు కటువైన చటుల హింస... 'హింస రచన... ధ్వంస నచణ... ధ్వంస రచన... హింస నచణ... violent love... violent love... గొడ్డళ్ళతో, వేట కొడవళ్ళతో, పిడిబాకుల్తో, యాసిడ్ దాడుల్తో ప్రేమస్వరూపాన్ని గాలించి కనుగొనబూనడం... దారుణాతి దారుణం. కనుకనే... **హింసాయ మరణం చుట్టు ముట్టిన వేళ సంభోగేచ్ఛ కట్టలు తెంచుకుంటుంది.**

హింసారాజ్యం... రాజ్యహింస... నిరంతరం... రాజ్యం ఉక్కుపాదం కింద నలుగుతున్న బతుకులే... అభద్రతతో ఆవిరవుతున్న అసువులే... రాజ్యహింసకు తరతమ భేదాలు లేవనీ, ఉండవనీ మళ్ళీ మళ్ళీ చెప్పాల్సి రావడం విచారకరం. రాజ్యహింస ఎన్ని రకాలుగా ఎంత సూక్ష్మంగా ఉంటుందో ఆశారాజు చెప్పిన తీరు ప్రశంసనీయం. **'రాక్షసులు... రాక్షసులు... రాక్షస రతి... ఇప్పుడొస్తున్న సినీమాలు ఒక రాజ్యహింస... సెన్సార్లు ఒక ఎన్‌కౌంటర్... అన్నింటికి ఆడశరీరమే కారణమా? మందులమ్ముకునేవాడు చూపించే మగకండల బొమ్మలే కారణమా? మీరు ఒప్పుకోరుగానీ ఇది రాజ్యహింసనే...'** వాచ్యంగానే అయినా ఒకానొక నిగూఢ భయంకర వాస్తవాన్ని మనముందుంచిన ఆశారాజు అభినందనీయుడు. భౌతిక అణచివేత సాధనంగా ఆధునిక రాజ్యం అవధరిస్తే బౌద్ధికంగా భావజాల పరివ్యాప్తికి దోహదపడి రాజ్యహింసోపకరణాలుగా రూపెత్తుతున్న సాంస్కృతిక, మీడియా, సినీమా, విద్యాలయాలు, కుటుంబం, కార్మిక సంఘాలు, మొదలగు సామాజిక సంస్థల లోగుట్టును రట్టు చేసిన ఆశారాజు కవిగా తన ప్రత్యేకతను చాటుకుంటున్నాడని చెప్పడానికి ఈ 'ఒగరు' కవిత్వమే నిలువెత్తు సాక్ష్యం.

ఉనికి కోసం ఉబలాటపడుతున్న అస్తిత్వ క్రోధనలన్నీ ఏకమై సామ్రాజ్య వాదాన్ని మట్టికరిపిస్తాయని ఆశాభావపుటల్ప సంతోషంతో సంబరపడ్డం తప్ప సదరు అస్తిత్వపు క్రోధనలన్నీ రాజ్యానికి అనుషంగిక ఉపకరణాలుగా మారిపోయి

అంకుల్ శ్యామ్ మూతి తుడుచుకొనే టిష్యూ పేపర్లవుతాయని ప్రగతిశీలురు కూడా గ్రహించకపోవడమే అత్యంత విషాదకరం.

అంతా డాంబికత్వమే... అంతా దంబాచార్యులే... అసలు ముఖం కనిపించదు. నకిలీ మెరుగుకే మార్కెట్ ఎక్కువ. ఫ్యూడల్ ఉదారగుణమే ఎదురులేని జనాకర్షక భూషణమై మురిపిస్తున్నదా!? విప్లవస్ఫూర్తి ఏమారుతున్నదా? ప్రలోభాలే ప్రధాన ఆదర్శంగా పరిణమిస్తున్నాయా? ఎవరి స్వార్థం వారి నెట్‌వర్క్‌ను పెంచి లాబియింగే ఒక అదనపుటలంకారమవుతున్నధ? కరప్షన్... కరప్షన్... ఇంటలెక్చువల్ కరప్షన్... మేధా పతనం... పతనమేధా... 'రాచకొండ' ఒక రాచపుండు కాకపోవ డానికీ, 'మానాల' రాజ్యభ్రష్టత్వానికి కొలమానంగా మారకపోవడానికీ కారణాలనేకం... కానీ కనిపిస్తున్నదొక్కటే... పోరాటం పాలుమాలుతున్నట్లుండడం... సంపాదనే సర్వోత్కృష్ట కార్యం కావడం...! కానీ రాజ్య నరమేధాన్నరికట్టే సత్తా ఒక్క వర్గపోరుకే ఉందన్న నగ్నసత్యాన్ని గ్రహించడం మన విధి.

కవులు స్వప్నాధిపతులు. కలలు కనడం వారి నైజం. కలని నిజం చేయడం కాదు కవిత్వం... నిజాన్ని కలగనడమే కవిత్వం గదా! ఈ 'ఒగరు'లో స్వప్నాంతర్గత దృశ్యాల చిత్రిక కనిపిస్తుంది. కలని కవిత్వంలో పట్టుకునే ప్రయత్నం చేశాడు ఆశారాజు. సామాజిక వాస్తవికతే కలల్ని నియంత్రిస్తాయని ప్రత్యేకించి ప్రస్తావించ నక్కర్లేదు. ఇక్కడే ఒక విషయం చెప్పాలి. ఏమంటే... సుప్తచేతనలోని గుప్త రహస్యాలకు, విఫల వాంఛల విపరీత సైకీ వ్యక్తీకరణ కాదీ కవిత్వం. హింసాత్మక జీవన విధ్వంస దృశ్యాల్ని మన కళ్ళకు కట్టే కవిత్వం. మొత్తం సమాజాన్నే ఈడ్చి జాడించిన బలమైన వ్యాఖ్యాన కవిత్వం. సర్రియలిస్టు ధోరణిలో కనిపించే ఇరోటిక్ భావాలీ కవిత్వంలో కన్పించకపోవడం ఈ ***ఒగరు*** కవిత్వానికబ్బిన అదనపు సుగుణం.

***తీరమ్మీద ఇసుకంతా చిన్నపిల్లల కళ్ళలా కదలాడుతున్న రాత్రి***గా లలితమైన ఊహ చేయగలిగిన ఆశారాజు ఒక్కోసారి ప్రబంధ కవుల వ్యక్తీకరణని తలపించే విధంగా గడుసైన అభివ్యక్తితో విస్మయాద్భుతం గొల్పుతాడు.

*రెండు చిలుకలు ఆమె ముక్కెరలోని కెంపును కొరుకుతున్నాయి.*

*వెన్నెల కురిసి నేల మీది గడ్డి కాలిపోయింది*

*పెదాల మీద జారిపడిన చినుకుల ముత్యాలు గుండె శిఖరాల మీద దొర్లి చిట్లి పోతున్నాయి...*

లాంటివే గాక

*సర్పాలు తిరిగే అధరాలు*

*ఈ షెహనాయిలో సర్పం దూరి బుసకొడుతోంది*

లాంటి వినూత్నాభివ్యక్తీకరణలు ఈ ***ఒగరు***లో మనల్ని 'మంత్ర'ముగ్ధుల్ని చేస్తాయి.

సున్నితత్వంలో కర్కశత్వం, కర్కశత్వంలో సున్నితత్వం, భయంలో ఆనందం, ఆనందంలో భయం, బీభత్సంలో సౌందర్యం, సౌందర్యంలో బీభత్సం– అన్నీ ఏక క్షణంలో కలగలిసి అనుభవానికొచ్చే పికాసో గుయెర్నికా చిత్ర రసన ఈ ఆశారాజు ***ఒగరు.***

ఒకింత మనసుపెట్టి ఏకాగ్రతతో ఈ కవిత్వాన్ని పఠిస్తే... ఇందులోని గడదడలాడించే సౌందర్యం, గజవజ వణికించే సౌందర్యం, రవజవ లాడించే సౌందర్యం, సలమల మసలించే సౌందర్యం... బీభత్సరస ప్రధాన వైచిత్ర్యానంద సౌందర్యం... సారాంశం... **సంక్షుబ్ధ సౌందర్యం** మనల్ని అచ్చెరువు గొలుపుతుంది.

"There can be no beauty at all, as far as I am concerned- **convulsive beauty-** except at the cost of affirming the reciprocal relations linking the object seen it its motion and in its repose"

- Mad Love - Andre Breton

*ఒక వస్తువు చలనంలో ఉన్న క్షణాన్ని*
*అదే వస్తువు సరిగా చలనం ఆగిపోయిన క్షణంతో*
*కలిపేటప్పుడు స్ఫురించే పరస్పర సంబంధాన్ని*
*ప్రదర్శించేదే సంక్షుబ్ధ సౌందర్యం.*

అర్ధరాత్రి సంచరించే నాగిని సౌందర్యాన్నీ, బతుకు తీగ మీద నడిచే రాజమణి మరణ వాంగ్మూలాన్నీ, చితి ముందు కూర్చుని పాడుతున్న ఎరుకలసాని చివరి జ్యోస్యాన్నీ, పాములోడి ప్రియురాలి వెన్నెల బుసల్నీ, కవిత్వం విషకన్య పచ్చల పిడిబాకుల రహస్యపు చుంబనాల్నీ, తియ్యని పాముకాటునీ, బిగబట్టిన పెదాల సౌందర్యాన్నీ, బిగించిన పిడికిలి సౌందర్యాన్నీ చవిచూసేందుకు ***ఒగరు***ను ఆస్వాదించండి.

*వైదేహి, హైదరాబాద్, 11 సెప్టెంబర్ 2009*

# మంత్రజాడలు


| | | | |
|---|---|---|---|
| | సంక్షుబ్ధ సౌందర్యం – థింసా | ... | vi |
| 1. | నాగిని సౌందర్యం | ... | 11 |
| 2. | ఎరుకలసాని చివరి జోస్యం | ... | 13 |
| 3. | విషం | ... | 15 |
| 4. | రాజమణి మరణ వాంగ్మూలం | ... | 17 |
| 5. | తియ్యని పాముకాటు | ... | 19 |
| 6. | మంత్ర | ... | 22 |
| 7. | విషకన్య | ... | 24 |
| 8. | రహస్య చుంబనం | ... | 26 |
| 9. | తపస్సు | ... | 28 |
| 10. | మంత్రం | ... | 30 |
| 11. | లంకా దహనం | ... | 32 |
| 12. | మంత్ర రహస్యం | ... | 34 |
| 13. | పాములోడి ప్రియురాలు | ... | 36 |
| 14. | మంత్రగీతం | ... | 38 |
| 15. | అధరం మీద గరళ దీపం | ... | 40 |
| 16. | నాగిని తిరిగే రాత్రి | ... | 42 |
| 17. | మంత్ర కోసం | ... | 44 |
| 18. | వెన్నెల బుస | ... | 46 |
| 19. | నరికిన చిటికెన వేలు | ... | 49 |


## *మంత్ర మరో రూపం*


| | | | |
|---|---|---|---|
| 20. | సఖీ | ... | 52 |
| 21. | ప్రియ | ... | 54 |
| 22. | వెన్నెల | ... | 57 |
| 23. | చంద్రిక | ... | 59 |
| 24. | మల్లిక | ... | 62 |



# నాగిని సౌందర్యం

గ్రీకు శిల్పం లాంటి సౌందర్యదేవత, వజ్రం లాంటి వాన చినుకుల్లో కరిగింది. తడితడి వొంటి మీద అతుక్కున్న ఇంద్రధనుస్సు చినిగిపోయింది. దారపు పోగుల్లా సాగే వాన, ఆమె వక్షస్థలం మీద అల్లుకుంటోంది. చిన్నచిన్న ముత్యాలహారాలు, రబ్బరుబొమ్మ లాంటి అందమైన పిక్కల నునుపు మీద జారుతున్నాయి.

రెండు చిలుకలు, ఆమె ముక్కెరలోని కెంపును కొరుకుతున్నాయి. ఒక బంగారం రంగు నాగు బాము, నడుము చుట్టూ తళుకులీనే వానచినుకుల్ని నాకు తోంది. పాదాల మీద దిగిన పూలబాణాల్లా చినుకులు

గుచ్చుకొంటున్నాయి. ఆమె కళ్ళమీద, సీతాకోకచిలుకల్లా వాలుతున్న వెండి చినుకులు.

కురుల మీద చిక్కుకొన్న చినుకుల ఆభరణాలు, వీపు మెరుపు మీద దొర్లి పగిలిపోతున్నాయి. నడుమును దాటిన పగడాలు, కాలివేళ్ళను ముద్దాడు తున్నాయి. పెదవుల మీద వాలికిన రత్నాలు, మెడలోయ ల్లోకి దూకి మెత్తగా నలుగుతున్నాయి. ఆమె తడిసిన పువ్వులా పడుకోనుంటే, చినుకులు పుప్పొడి కుప్పలా ఎగిసి పడుతున్నాయి.

ఆమె తిరిగిన చోటంతా రసరమ్య గీతమై పారుతుంటే, నేల నేలంతా నెమలిలా పురివిప్పి ఆడింది. ఇంతకాలం ఎదురుచూసిన తర్వాత, ఎన్ని రంగుల్లోనో కురిసి, ప్రకృతినంతా, ఇంత కమనీయం చేసిందీ వర్షం.

వర్షమా! అపురూప సౌందర్యమా! అత్యంత తీపి అధరమా! సమస్తం సమర్పించి, నీ ముందు మోకరిల్లు తున్నాను.

సూర్య దినపత్రిక, 1 సెప్టెంబర్ 2008

**End of Preview.**

**Rest of the book can be read @**

**http://kinige.com/kbook.php?id=576**